

దళిత మహిళపై యువకుని దాడి

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

చంద్రగిరిలోని పాతపేట దిగువ వీధికి చెందిన గురుకుమార్ తనపై దాడిచేశాడని గురువారం బాధితురాలు కాకర్ల శ్యామల అనే దళితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో తన కుమార్తెను గురుకుమార్ వేధించాడని, అప్పటి నుంచి తన కుటుంబంపై కక్ష పెంచుకున్నాడని పేర్కొన్నారు. గురువారం తాను పొలం పనులు చేసుకుని ఇంటికి వస్తున్న సమయంలో అడ్డగించి రాయితో కొట్టాడని, ఇంటి దగ్గర తన కుమార్తెపై దాడికి పాల్పడ్డాడని పేర్కొంది. తనను, తన కుమార్తెను అంతమొందిస్తానని హెచ్చరిస్తున్న గురుకుమార్‌ను అరెస్టు చేసి, తమకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిపిఎం జిల్లా మహాసభలకు...

పేదల చేయూత

రూ.10 వేలు ఇచ్చిన వెత్తలతడుకు గ్రామస్తులు

సిపిఎం నాయకులకు విరాళం అందిస్తున్న వెత్తలతడుకు గ్రామస్తులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

డిసెంబర్ 1, 2 తేదీల్లో సత్యవేడు వేదికగా జరగనున్న సిపిఎం జిల్లా మహాసభలకు వెత్తలతడుకు గ్రామస్తులు తమవంతు సాయం రూ.10వేల విరాళాన్ని అందించారు. తాము నిర్వహించిన భూపోరాటాల్లో అండగా నిలిచిన సిపిఎంకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు. పార్టీ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింట విరాళాల సేకరణలో భాగంగా గ్రామస్తులంతా మూకుమ్మడిగా తమవంతు సాయాన్ని నేతలకు బుధవారం అందజేశారు. నారాయణవనం మండలం వెత్తలతడుకు గ్రామంలో దీర్ఘకాలం పాటు జరిపిన భూపోరాటంలో ఒక్కో కుటుంబానికి ఒక్కో ఎకరాను తీసిచ్చిన ఫలితాన్ని తాము ఎప్పటికీ మరచిపోలేమన్నారు. పార్టీ మహాసభలకు విరాళాన్ని అందించిన గ్రామస్తులకు జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నాయకులు దాసరి జనార్ధన్, బాలసుబ్రమణ్యం, నారాయణ, మునిశంకర్ అభినందనలు తెలిపారు. సిపిఎం ఎపుడూ పేదల పక్షాన ఉంటుందని పేర్కొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి : డి.జనార్ధన్

తిరుపతి జిల్లా సత్యవేడులో డిసెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించనున్న సిపిఎం జిల్లా మహాసభలను కార్మిక కర్షక ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ఎండగట్టి, భవిష్యత్ పోరాటాలను మహాసభల్లో రూపకల్పన చేస్తామని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లడానికి తొలిసారిగా సిపిఎం జిల్లా మహాసభలను సత్యవేడులో నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా శ్రీసిటీలోని పరిశ్రమల్లో కార్మిక చట్టాల అమలు తీరు, మ్యాన్‌పవర్ ఏజెన్సీలు పిఎఫ్ చెల్లించకపోవడం, భూ సమస్యలు నియోజకవర్గంలో ఉన్నాయన్నారు. ఆదివారం జరగనున్న బహిరంగసభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు హాజరవుతారని తెలిపారు. విలేకరుల సమావేశంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ లక్ష్మి, రమేష్, రవి, మురళి, లోకేష్ పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి టౌన్ : సిపిఎం తిరుపతి జిల్లా 14వ మహాసభలు డిసెంబర్ 1, 2 తేదీల్లో సత్యవేడు నగరంలో జరగనున్న మహాసభలను జయప్రదం చేయాలని తిరుపతి సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. సిపిఎం నగర కార్యదర్శి కె వేణుగోపాల్ మాట్లాడుతూ తిరుపతి నగరం నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసి బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు పి బుజ్జి, ఎం నరేంద్ర, ఏ రాధాకష్ణ, ఎం జయంతి, ఎం రాజు, ఆర్ మల్లికార్జునరావు, పి రమేష్, భగత్ రవి పాల్గొన్నారు.

నారావారిపల్లిలో 'ప్రజాప్రతినిధుల' సందడి

తమ్ముని కర్మక్రియల్లో చంద్రబాబు

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంతూరు నారావారిపల్లిలో దగ్గరుండి గురువారం నిర్వహించారు. కుమారుడు, మంత్రి నారా లోకేష్, ఎంఎల్ఎలు, ఎంపిలు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు స్వగృహంలో రామ్మూర్తినాయుడుకు నివాళి అర్పించారు. అనంతరం రామ్మూర్తి తనయుడు నారా రోహిత్ మంగళవాయిద్యాలతో పూజాసామాగ్రి తట్టతో సమాధి వద్దకు దాయాదులతో కలిసి వెళ్లి పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ శేషాచల లింగేశ్వర స్వామిని నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.

నారా రామ్మూర్తినాయుడు చిత్రపటానికి సిఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, వి.అనిత, సవిత, బిసి జనార్ధన్, మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, మాజీ మంత్రి దేవినేని ఉమ, బుద్దా వెంకన్న, ఎంఎల్ఎలు ఎన్.అమరనాథ్‌రెడ్డి, బొజ్జల సుధీర్, డాక్టర్ మురళీమోహన్, డాక్టర్ థామస్, ఆదిమూలం, పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, గురజాల జగన్మోహన్‌నాయుడు, గాలి భానుప్రకాష్, వైసిపి ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి, టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నారావారిపల్లిలో అనంతపురం రేంజి డిఐజి షిమూషి బాజ్‌పేయ్ ఆధ్వర్యంలో ఎస్‌పి సుబ్బరాయుడు నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు. ఎ.రంగంపేట-నారావారిపల్లి చెక్‌పోస్టు వద్ద విఐపిల వాహనాలను మాత్రమే అనుమతించారు. మూడు చోట్ల శాఖాహారంతో కూడిన భోజనాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు సిఎం చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని స్వగృహానికి తిరుగు ప్రయాణం అవుతారు.

శ్రీ శేషాచల లింగేశ్వర స్వామిని దర్శించుకున్న చంద్రబాబు దంపతులు

వంటావార్పుతో నిరసన

వందో రోజుకు శ్రీవారి మెట్టు వ్యాపారుల ఉద్యమం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో చిరు వ్యాపారం చేసుకొనే వారి న్యాయమైన సమస్యను పరిష్కరించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళీ, జిల్లా కార్య దర్శి జయచంద్ర హెచ్చరించారు. తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తుల దీక్ష బుధవారానికి వంద రోజులకు చేరుకుంది. గత వంద రోజులుగా వీరు టిటిడి పరిపాలనా భవనం వద్ద నిరసన కొనసాగిస్తున్నారు. వీరు మాట్లాడుతూ శ్రీవారి మెట్టు మార్గంలో 30 కుటుంబాలకు పైగా ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం వీరిని అక్కడ వ్యాపారం చేసుకోనివ్వకుండా అధికారులు అడ్డు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో టిటిడి పరిపాలనా భవనం వద్ద దీక్షకు దిగినట్టు తెలిపారు. చిరు వ్యాపారస్తులకు న్యాయం చెయ్యాలని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తో పాటు టిటిడి చైర్మన్ ,ఇవో ,అడిషనల్ ఇవోల దష్టికి తీసుకు వెళ్ళినా ఇప్పటివరకు స్పందించక పోవడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ జీవితాలు ఎంతో ఆనందంగా ఉంటాయని భావించిన తమకు నిరాశే ఎదురైందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శ్రీవారి మెట్టు చిరు వ్యాపారస్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాన్ని ఉధతం చేస్తామని టీటీడీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఉద్యమానికి సంఘీభావంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, ఆర్టీసీ యూనియన్ నాయకులు శివకుమార్, భాస్కర్ , సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, బుజ్జి తదితరులు మద్దతు ప్రకటించారు శ్రీవారి మెట్ల చిరు వ్యాపారస్తుల సంఘం నాయకులు యుగంధర్, చిట్టిబాబు, మధు, చిరంజీవి, పెంచలయ్య, ప్రకాష్, రామ్మూర్తి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కందారపు మురళి

16న 'పడమటిగాలి' నాటకం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

డిసెంబర్ 16వ తేదీన తిరుపతి నగర పరిధిలోని మహతి కళాక్షేత్రంలో పడమటి గాలి నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షులు డాక్టర్ తమటం రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో పడమటి గాలి నాటకానికి సంబంధించిన విషయాలను మీడియాకు వివరించారు. 16న ప్రదర్శించబోయే పడమటి గాలి నాటక ప్రదర్శనలో ఐఏఎస్ అధికారి ప్రధాన పాత్రను పోషించనున్నారని అన్నారు. నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు ఈ కథాంశం సమాజ శ్రేయస్కత ఆలోచనలతో రూపుదిద్దు కొందని, ఒక విలువైన సమాచారాన్ని సమాజానికి అందిస్తుందన్నారు. అభివద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో ఈ నాటకానికి మంచి ఆదరణ లభించిందని, హౌస్ ఫుల్ బోర్డులు ఏర్పాటు చేసి మరి పడమటి గాలి నాటకం ప్రదర్శింపబడిందన్నారు. తిరుపతి నగర ప్రజలు ఈ నాటకాన్ని వీక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు భాషోద్యమ సమితి ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శ్రీమన్నారాయణ, ధర్మయ్య పాల్గొన్నారు.

ఎంపి నిధులతో ఆర్‌ఒ ప్లాంట్

ఎంపి చొరవతో బిసి హాస్టల్ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యను తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి పరిష్కరించారు. గతంలో బీసీ హాస్టల్ విద్యార్థులు తిరుపతి ఎంపీ కార్యాలయానికి వెళ్లారు. రక్షిత మంచి నీటి సదుపాయం లేదని, కలుషిత నీళ్లు తాగి రోగాల బారిన పడుతున్నట్టు ఎంపీ ఎదుట విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే నాయుడుపేట బీఆర్ అంబేద్కర్ గురుకుల హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సందర్భంలో ఎంపీ వారిని పరామర్శించారు. ఆ సందర్భంలో సురక్షిత మంచినీటిని అందించాలని విద్యార్థులు విన్నవించారు. విద్యార్థుల దయనీయ స్థితిని గుర్తించి, వెంటనే రేణిగుంట బీసీ సంక్షేమ వసతి గహంలో రక్షిత మంచినీటి పథకానికి రూ.2.50 లక్షలు, నాయుడుపేట గురుకుల పాఠశాలలో రక్షిత మంచినీటి పథకానికి రూ.3 లక్షలు తన ఎంపీ నిధుల నుంచి కేటాయించారు. ఇప్పుడా పనులు పూర్తయి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమకు రక్షిత మంచినీటిని అందించడానికి ముందుకొచ్చి నిధులు మంజూరు చేసిన తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తికి కతజ్ఞతలు తెలిపారు.

అసలైన సత్యశోధకుడు 'మహాత్మా పూలే'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

భారతీయ సంస్కతిలో వేళ్లూనుకుపోయిన కులవ్యవస్థను, అంటరానితనం అనే జాడ్యం నుంచి సమాజాన్ని కాపాడి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి గొప్ప సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టిన అసలైన సత్య శోధకుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు కొనియాడారు. జ్యోతీరావు పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి పాల్గొన్నారు.



అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. టీటీడీ ఈవో జె. శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, పాంచరాత్ర ఆగమ సలహాదారు మణికంఠ స్వామి, కంకణ భట్టార్ శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి పాల్గొన్నారు. అనంతరం ఈవో జె.శ్యామలరావు శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. మాడావీధుల్లో ఉండే ప్రతి భక్తునికి వాహన సేవ దర్శనం కల్పిస్తామని ఈవో తెలిపారు. చెన్నైకు చెందిన హిందూ మహాసభ ట్రస్ట్ చైర్మన్ డిఎల్ వసంత

వేడుకగా ధ్వజారోహణం

కుమార్ అమ్మవారికి కానుకగా ఆరు గొడుగులను ఈవోకు అందజేశారు. గురువారం రాత్రి అమ్మవారు మురళికృష్ణుని అలంకారంలో పిల్లనగ్రోవి ధరించి చిన్న శేష వాహనంపై దర్శనమిచ్చారు.

ఆకట్టుకుంటున్న పుష్ప ప్రదర్శనశాల

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుచానూరులోని శుక్రవారపుతోటలో ఏర్పాటుచేసిన పుష్ప ప్రదర్శనశాల భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. టీటీడీ ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో ' హిరణ్యక్షుడనే రాక్షసుడిని సంహరించి భూదేవిని కాపాడుతున్న వరాహరూపంలో ఉన్న శ్రీమహావిష్ణువు, వాలి సుగ్రీవుల మధ్య జరిగే యుద్ధంలో చెట్టు చాటు నుండి వాలిని సంహరిస్తున్న రాముడు, శ్రీ రామ రావణ యుద్ధంలో వనరులతో యుద్ధం చేస్తున్న కుంభకర్ణుడు అనే రాక్షసుడి ప్రతిమలు ఏర్పాటు చేశారు. వివిధ పుష్పాలు, కూరగాయలతో ఏర్పాటు చేసిన జంతువులు, పక్షుల ఆకతులు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. మైసూర్ కు చెందిన గౌరి గత 9 సంవత్సరాలుగా సైకిత శిల్పాన్ని తయారు చేస్తోంది, ఈ ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి సైకిత శిల్పాన్ని రూపొందించారు.

మంత్రి పట్టువస్త్రాల సమర్పణ

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి టిటిడి ఈవో శ్యామల రావు, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకతంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, విజివో సదాలక్ష్మి, ఏవీఎస్వో వై.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

తిరుమలలో 'నగదు రహిత సేవలు'

అందుబాటులో 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్' ప్రయోగాత్మకంగా అన్నదాన సత్రంలో ఏర్పాటు

తిరుమల అన్నదాన సత్రంలో 'కీవోస్క్' సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సాంకేతిక డిజిటల్ టెక్నాలజీ ఉపయోగించుకుని తిరుమల 'సైబర్ సిటీ'గా రూపుదిద్దుకోనుంది. టిటిడిలోని అన్ని విభాగాల్లోనూ ఈ టెక్నాలజీ ఉపయోగించి భక్తులకు నగదు రహిత సేవలను అందించేందుకు ప్రణాళికలను రూపొందించారు. ప్రయోగాత్మకంగా తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రంలో 'కీవోస్క్' (ఎటిఎం తరహా) ఏర్పాట్లు చేశారు. అన్నదాన సత్రానికి విరాళాలు ఒక రూపాయి నుంచి 99వేల వరకూ ఈ ఎటిఎం ద్వారా డబ్బులను అందజేయవచ్చు. ఏర్పాటు చేసిన పది రోజుల్లోనే ఈ టెక్నాలజీ ద్వారా సామాన్య భక్తులు 3 లక్షల 75వేల రూపాయలను అన్నదాన సత్రానికి విరాళంగా అందజేయడం గమనార్హం. ఇలాంటి సాంకేతికతను ప్రసాదాల విక్రయం, గదుల కేటాయింపుతోపాటు హుండీ కానుకలను సమర్పించేందుకు అందుబాటులోకి తేవాలని టిడిడి యోచిస్తోంది.

తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, సాంకేతిక డిజిటల్ టెక్నాలజీని విస్తారంగా ఉపయోగించనున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ ఐటిరంగ నిపుణులు, డిజిటల్ టెక్నాలజీలో పేరొందిన సంస్థలను పిలిపించి, కాంట్రాక్టు పద్ధతిన టిటిడిలో అమలు చేయనున్నారు. తిరుమలలో ఇకపై లడ్డు విక్రయాలు, గదుల కేటాయింపులు, హుండీ కానుకలు, అన్నదాన పథకానికి విరాళాలు, వివిధ స్కీంలకు భక్తులను భాగస్వామ్యం చేసేందుకు ఇకపై ఏ అధికారినీ సంప్రదించాల్సిన అవసరం లేదు. ఎటిఎం తరహాలోని 'కీవోస్క్' ద్వారా టిటిడిలోని ఏ పథకానికైనా విరాళాన్ని సామాన్య భక్తులు సైతం అందజేయవచ్చు. లడ్డూలు అదనంగా పొందాలంటే 'కీవోస్క్' ఓపెన్ చేసి ఆప్షన్లు నింపి, ఫోన్ పే ద్వారా అమౌంట్ చెల్లిస్తే 'స్లిప్' వస్తుంది. లడ్డూ కౌంటర్‌లో స్లిప్ ఇస్తే కావాల్సినన్ని లడ్డు ఇస్తారు. శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శనం పొందాలన్నా 'కీవోస్క్' ద్వారా అందుబాటులోకి రానుంది. ఆర్జిత సేవలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయో కూడా 'కీవోస్క్' ద్వారా తిరుమలలో తెలుసుకునే అవకాశం ఉంది. ప్రాణదానం, స్థానిక ఆలయాల సందర్శన టికెట్లను ఈ కీవోస్క్ ద్వారా పొందవచ్చు. నిపుణుల కమిటీ తిరుమలలో అన్ని చోట్ల ఈ 'కీవోస్క్'లను ఏర్పాటు చేసి దళారుల బెడద లేకుండా నగదు రహిత సేవలను అందుబాటులోకి తేనుంది. ప్రస్తుతం అన్నదానం క్యాంటిన్‌లో సక్సెస్ కావడంతో మిగిలిన సేవా పథకాల ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనుంది.

రుయా పారిశుధ్య కార్మికుల అధ్యక్షులుగా ఎం.నిర్మల

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రుయా హాస్పిటల్‌లో ఏ వన్ సర్వీస్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు సిఐటియు అనుబంధంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.నిర్మల, ప్రధాన కార్యదర్శిగా పి. ఉషారాణి, కోశాధికారిగా పి.నీలవేణి ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, తక్షణమే తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, పి బుజ్జి, ఏ1 సర్వీస్ కార్మికులు ఉపాధ్యక్షులు వై పార్వతి, జమునమ్మ, జాయింట్ సెక్రటరీ వై లక్ష్మమ్మ, ఆర్ అమ్ములు, కమిటీ సభ్యులు మునిరాజా, సుజాత పాల్గొన్నారు.

తిరుపతి రుయా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ (సిఐటియు అనుబంధం) అధ్యక్షురాలు ఎం. నిర్మల, ప్రధాన కార్యదర్శి పి. ఉషారాణి, కోశాధికారి పి. నీలవేణి

డొక్కా సీతమ్మ పేరిట అన్నదానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద జనసేన ఆధ్వర్యంలో గురువారం డొక్కా సీతమ్మ పేరిట అన్నదానం చేశారు. సీతమ్మ స్ఫూర్తితో ప్రతి గురువారం పేదలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇన్‌ఛార్జ్ పేట చంద్రశేఖర్ అన్నారు. ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతిరామ్, పేట చిరంజీవి, హేమంత్ కుమార్, తేజ, దినేష్, హరి, ఉదయ్, లక్ష్మణ్, రమణ యాదవ్ పాల్గొన్నారు.

'అక్రమ దుకాణాలు తొలగించాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గత ప్రభుత్వ హయంలో అలిపిరి కాలినడక మార్గంలోని 7వ మైలు వద్ద అటవీ శాఖ అధికారుల సహకారంతో అక్రమంగా నిర్మించిన దుకాణాలను తొలగించాలని కోరుతూ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్‌కు అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆర్‌ఆర్ రమణ యాదవ్ వినతి పత్రాన్ని ఇచ్చారు. గురువారం నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియల కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడిని రమణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. అక్రమ దుకాణాల ఏర్పాటు వెనుక ఉన్న టీటీడీ, అటవీ శాఖ అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని శ్రీనివాస యాదవ్ హామీ ఇచ్చినట్లు రమణ యాదవ్ తెలిపారు.

ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చాగణం గౌరీ శంకర్ ఉచితంగా వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలను గురువారం వరదయ్యపాలెం పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ గ్రూప్, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్, లివర్ ఫంక్షన్ టెస్ట్, సిఆర్పి, బ్లడ్ షుగర్, కొలెస్ట్రోల్, థైరాయిడ్, డెంగీ, ఎలక్ట్రోరల్, వైరల్ ఫీవర్, హెచ్ఐవి, ఎస్‌సీవీ, హెచ్బిఎస్ఏటీ, ఆర్‌ఏ ఫ్యాక్టర్, కాల్షియయ్, తదితర పరీక్షలకు రక్త సాంపిల్స్ స్వీకరించారు. పరీక్షలు నిర్వహించి, ఫలితాలు తెలియజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రబాబు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మండలంలోని గేట్ పుత్తూరు 6వ వార్డులో గురువారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు డిఎస్ గణేష్, రఫీ అహమ్మద్, మస్జిద్ ఏ ముఖద్దస్, ముతవల్లి మహమ్మద్ గౌస్, హుస్సేన్, ఎస్‌కే షబ్బీర్, షేక్ హమీద్ బాషా, చాను, నజీర్, అమీర్ బాషా, షకీల్, రసూల్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: తిరుపతి మంగళం ట్రెండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పుత్తూరు రూరల్ మండలం గొల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లోకేశ్వరి ఈ నెల 24, 25, 26వ తేదిలలో జరిగిన అండర్-14 బేస్ బాల్ అంతర్ జిల్లాల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా బంగారు పతకం సాధించడానికి లోకేశ్వరి తన వంతు కృషి చేసినట్లు ఇన్‌ఛార్జ్ హెచ్ఎం రమేష్ తెలిపారు. పోటీలో పాల్గొన్న విద్యార్థినిని గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ గోపికృష్ణ, ఉపాధ్యాయులు ఎస్ఎస్ నాయుడు, నరసింహులు, చంద్రశేఖర్, శ్రీరాములు, ఏకాంబర రెడ్డి, హేమావతి, ప్రభావతి, గీత పాల్గొన్నారు.

'బాల్య వివాహాలు అడ్డుకుందాం'

ప్రజాశక్తి-కోట: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సీడీపీఓ మునికుమారి తెలిపారు. గురువారం మండలంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బాల్య వివాహాలు చేయడం నేరమంటూ అంగన్వాడీ టీచర్లుకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని బాల్య వివాహాలు అరికట్టేందుకు తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని, వారికి చైతన్యం కల్పించాలని సూచించారు. అనంతరం బాల్యవివాహాలు చేస్తే కేసు నమోదు చేస్తామని గ్రామాల్లో తెలపాలని చెప్పారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు సమాచారం తమ దృష్టికి తేవాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తహశీల్దార్ లక్ష్మినారాయణను గురువారం సీనియర్ న్యాయవాది కెవి రమణయ్య ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించి, శివయ్య ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో దావాల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామచంద్రయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆర్పీలపై అనుచిత వ్యాఖ్యలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మున్సిపాలిటీ మెప్మా శాఖ పరిధిలో పనిచేస్తున్న ఆర్పీల పట్ల ఆ శాఖకు చెందిన ఇద్దరు ముఖ్య అధికారులు సామాజిక మాధ్యమాల వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సంఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది.ఆరితేరిన ఆర్పీలు సక్రమంగా గ్రూపులు ఎందుకు నిర్వహించడం లేదనీ, వారికి సిగ్గూ శరం లేవా అంటూ మెప్మా శాఖకు సంబంధించిన వాట్సాప్ గ్రూపులో ఓ అధికారికి మరో అధికారికి ఈ సందేశాన్ని పంపారు. దాంతో ఆర్పీలు ఉన్నతాధికారి వద్దకు వెళ్లి ఆ వ్యాఖ్యలు ఉప సమహరించుకోకుంటే తాము విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. అందుకు ప్రతిగా మీ స్థానాలను వేరొకరితో భర్తీ చేస్తామంటూ ఆ అధికారి బెదిరించినట్లుగా ఆర్పీలు వాపోతున్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

నాయుడుపేటలో



గూడూరులో

తిరుపతిలో

ప్రజాశక్తి-నాయుడుపేట: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేస్తుందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సామాజికవేత్త సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నాయుడుపేట పట్టణంలో బస్టాండ్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సమ సమాజ స్థాపనకు జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. కూటమి ప్రభుత్వ పాలన పైపులు విమర్శలు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో వేధింపులపర్వం నడుస్తుంది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కిషోర్ యాదవ్, మున్సిపల్ ఛైర్ పర్సన్ దీపిక, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, రత్నశ్రీ, మల్లికార్జున్ రెడ్డి, సిద్దయ్య, మోహన్, లక్ష్మీనారాయణ రెడ్డి, కుమార్, నాగార్జున, సరిత పలువురు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని పూలేవిగ్రహానికి కెవిపిఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గూడూరు కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు దారా కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్, కమిటీ సభ్యులు సురేష్, వెంకట రమణయ్య, నరసింహులు, చంద్రయ్య, శ్రీనివాసులు, సీపీఎం ప్రాంతీయ ఆర్గనైజర్ జోగి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం బీసీ బాలుర వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ సింగమల రామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు, సిబ్బంది పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

క్యాంపస్: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్వీయూ సెనెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు హాజరైయ్యారు. పూలే ఆశయాలను కొనసాగించే విధంగా నిరంతరం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, అంబేద్కర్ న్యాయ కళాశాల ఛైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సదాశివ, సిమ్స్ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీధర్ బాబు, శివకుమార్, విజయ్, ప్రమోద్ కుమార్, చిరంజీవి, శ్రీనివాసులు, రాజశేఖర్ పాల్గొన్నారు. మైనారిటీస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్వీయూలో ఆ సంఘం అధ్యక్షులు పద్మనాభం అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఆచార్య పిసి వెంకటేశ్వర్లు, డి.గోవిందులు, ఆర్ట్స్ కళాశాల సూపరింటెండెంట్ కృష్ణ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఎస్వీయూలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వర్సిటీ పరిపాలన భవనం ఎదుట పూలేకు ఘనంగా వర్సిటీ నివాళులు అర్పించింది. ముఖ్యఅతిథిలుగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు విచ్చేశారు. కార్యక్రమంలో హరికృష్ణ, కృష్ణ, చంద్రశేఖరయ్య, వివేక్, రంగనాథ్, వేణు, చంద్రప్రకాష్, రంజిత్, నాదముని రెడ్డి, శివాని, రూపేష్, చిన్న మురారి, విజయ్ పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం తిరుపతి బాలాజీ కాలనీ కూడలిలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, బీసి సంఘర్షణ సమితి సభ్యులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సాకం ప్రభాకర్, అశోక్ సామ్రాట్ యాదవ్, కేబుల్ రమణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను గురువారం స్థానిక ఎంజెపిబి బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సురేష్, కో-ఆపరేటివ్ సభ్యులు దినకర్, సభ్యులు పాల్గొన్నారు.

చేసే పనిలో నిబద్ధత, క్రమశిక్షణ అవసరం

- శ్రీసిటీలో సాహితీ వేత్త కిరణ్ ప్రభ స్ఫూర్తిదాయక ప్రసంగం

ప్రజాశక్తి-సత్యవేడు: ప్రతిఫలం ఆశించకుండా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తే, మంచి ఫలితాలు వెదుక్కుంటూ వస్తాయని ప్రఖ్యాత 'టాక్ షో' ప్రయోక్త, సాహితీ వేత్త కిరణ్‌ప్రభ పేర్కొన్నారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో గురువారం శ్రీసిటీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన తన సతీమణి కాంతికిరణ్‌తో కలసి పాల్గొన్నారు. వారికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘనస్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో ప్రేక్షకులను ఉద్దేశించి కిరణ్‌ప్రభ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సాహిత్యాభిమానులతో తన అద్భుత ప్రయాణాన్ని, అనుభవాలను పంచుకున్నారు. తన తొలినాళ్లను గుర్తు చేసుకుంటూ, తెలుగు సాహిత్యం సంస్కృతిపై తనకున్న మక్కువే తన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. విద్యార్థి రోజుల్లో, తాను చేతితో రాసిన తెలుగు పత్రికను ప్రచురించడం, ఈ గొప్ప ప్రయత్నానికి పునాదిగా నిలిచిందన్నారు. నేడు తన భార్యతో కలిసి సగర్వంగా ప్రపంచవ్యాప్త సాహిత్యాభిమానుల అభిమానాన్ని చూరగొన్న కౌముది ఆన్‌లైన్ తెలుగు మాసపత్రికను నడుపుతున్నామని తెలిపారు. ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు, యువ తరాలకు స్ఫూర్తినిచ్చేలా వారి ఆదర్శవంతమైన జీవిత విశేషాలను 'టాక్ షో' ల ద్వారా తాను ప్రధానంగా వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్త ప్రేక్షకులతో ముడిపడిన టాక్ షోల వెనుక విస్తృతమైన పరిశోధన, సాధన, ఒక్కో ఎపిసోడ్‌కు 25 గంటల శ్రమ దాగి ఉందన్నారు. సాహిత్యం, సినిమా, సామాజిక సమస్యల వంటి అంశాలపై తన ప్రదర్శనలు ఉంటాయన్నారు. అమెరికాలోని ఓ ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో సీనియర్ సైంటిస్ట్‌గా ఉద్యోగం చేస్తూనే, సాహిత్యం, సంస్కృతి పట్ల తనకున్న అభిరుచిని ఎలా సంతృప్తి పరుచుకున్నాడో కిరణ్ ప్రభ వివరించారు. తన ఖాళీ సమయాన్ని ఎలా నిబద్ధతతో సద్వినియోగం చేస్తున్నారో తెలిపారు. ప్రవాస భారతీయుల సాంస్కృతిక రాయబారిగా పిలువబడే కిరణ్‌ప్రభ ఇప్పటివరకు దాదాపు 700మంది ప్రముఖ వ్యక్తుల జీవితాలను వివరిస్తూ 1350 రేడియో టాక్ షోలను నిర్వహించారు. ఖచ్చితమైన పరిశోధన, అంతర్దృష్టి కథనాలకు ఆయన ప్రసిద్ధి చెందాడు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. నెల్లూరు, చెన్నై, సూళ్లూరుపేటకు చెందిన సాహితీప్రియులు, ఉద్యోగులు హాజరై, కిరణ్‌ప్రభ, కాంతి కిరణ్‌ల బహుముఖ ప్రజ్ఞను మెచ్చుకుని కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రేక్షకులు అడిగిన పలు సందేహాలను కిరణ్ ప్రభ నివృత్తి చేశారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీకి వెంకట్ ఎంపిక

ప్రజాశక్తి-విజయపురం: మండలం, ఇల్లత్తూరు గ్రామానికి చెందిన వెంకట్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీకి ఎంపిక చేసినట్లు తిరుపతి ఏస్వీ యూనివర్శిటీ అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 18వ తేదీ కేరళలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో వెంటక్ పాల్గొంటరాని ఆ ప్రకటనలో తెలిపారు. వెంకట్ ఎంపిక పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు లక్ష్మీ

వి కోట: మండల పరిదిలోని పాముగానిపల్లి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి.లక్ష్మీ జాతీయస్థాయి అండర్ 14 ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ రెడ్డి తెలిపారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో పల్నాడు జిల్లా కారంపూడిలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో చిత్తూరు జిల్లా ప్రథమస్థానం సొంత చేసుకుంది. ఆ జట్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి.లక్ష్మీని జాతీయస్థాయి జట్టుకు ఎంపిక చేశారు. ఈ విద్యార్థి త్వరలో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థికి తర్ఫీదు ఇచ్చిన పిడి సురేష్ బాబును ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

అవగాహనతో ఎయిడ్స్‌ను అరికడదాం'

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: అవగాహన పెంచుకొని ఎయిడ్స్‌ను అరికడదామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ చంద్రమౌళి అన్నారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం కావడంతో ముందస్తుగా వివిధ అంశాలలో గురువారం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. చర్చా వేదిక, రంగోలి, పోస్టర్ ప్రదర్శన వ్యాసరచన, మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించారు. రెడ్ రిబ్బన్ క్లబ్ డాక్టర్ షర్మిల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ చైతన్య కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో డాక్టర్ సుజనా, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ గాయత్రి, డాక్టర్ సావిత్రి, ఎస్ పద్మావతి పాల్గొన్నారు.

రేపు పింఛన్‌ల పంపిణీ

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: సామాజిక పింఛన్ దారులకు శనివారమే నగదు అందజేయనున్నట్లు ఎంపీడీవో గిడ్డయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఈ నెల 30న పింఛన్ నగదును లబ్ధిదారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆ మేరకు ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

పుత్తూరు టౌన్: సామాజిక పింఛన్ దారులకు శనివారం రోజునే నగదును అందించనున్నట్లు పుత్తూరు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30న ఉదయం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

సీఎం దృష్టికి చంద్రగిరి అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరిలో అభివృద్ధి పనులను పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ కెపిఎస్ వాసు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సీఎం సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలకు స్వగ్రామానికి విచ్చేసిన సీఎంను గురువారం డాక్టర్ వాసు కలిశారు. ఈ సందర్భంగా చంద్రగిరి అభివృద్ధి పనులను వివరించారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



బాధితులకు చెక్కులను అందిస్తున్న సీఎం

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న నలుగురికి సీఎంఆర్ఎఫ్ కింద చెక్కులను నారావారిపల్లెలో గురువారం రాత్రి సీఎం చంద్రబాబు పంపిణీ చేసి భరోసా కల్పించారు. నలుగురికి సిఎం సహాయ నిధి నుంచి 11లక్షల50వేల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు.

IN THE COURT OF SUB-ORDINATE JUDGE AT TIRUTTANI
M.C.O.P. NO: 13/2024
S. Mohamed Gouse, S/o.Sadhik Basha ...**Petitioner.**
VERSUS
1. Mr. Chitha Vamsi Krishna Reddy.
2. The Manager, New India Assurance Co.Ltd., ...**Respondents.**
To
Mr. Chitha Vamsi Krishna Reddy. S/o. C. Venkateswara Reddy, No:20-2-548/44, Maruthi Nagar, Korlagunta, Tirupathi Urban, Tirupathi, Chittoor District, Andhra Pradesh - 517 501.
Whereas the above named petitioner S. Mohamed Gouse, has made an application to this Hon'ble Court U/s.166 of M.V Act. You are hereby warned in appear in this Court in person or by a pleader duly instructed on The Sub-Ordinate Judge, Tiruttani on 09.12.2024 at 10.15 a.m on the forenoon to show cause against the application failing which said application will be heard and determined as Ex-Parte.
J. SARAVANAN, M.A., B.L.,
Counsel for the Petitioner

IN THE COURT OF SUB-ORDINATE JUDGE AT TIRUTTANI
M.C.O.P. NO: 14/2024
Mr.Murali. ...**Petitioner.**
VERSUS
1. Mr. Chitha Vamsi Krishna Reddy.
2. The Manager, New India Assurance Co.Ltd., ...**Respondents.**
To
Mr. Chitha Vamsi Krishna Reddy, S/o.C. Venkateswara Reddy, No:20-2-548/44, Maruthi Nagar, Korlagunta, Tirupathi Urban, Tirupathi, Chittoor District, Andhra Pradesh - 517 501.
Whereas the above named petitioner Mr.Murali has made an application to this Hon'ble Court U/s. 166 of M.V Act. You are hereby warned in appear in this Court in person or by a pleader duly instructed on The Sub-Ordinate Judge, Tiruttani on 20.12.2024 at 10.15a.m on the forenoon to show cause against the application failing which said application will be heard and determined as Ex-Parte.
J. SARAVANAN, M.A., B.L.,
Counsel for the Petitioner

పెండింగ్ జీతాలు చెల్లించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: రుయా హాస్పిటల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. గురువారం రుయా హాస్పిటల్ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ ఆవరణంను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో రాయలసీమకి తలమానికంగా ఉన్న ఈ హాస్పిటల్‌కు వందల మంది రోజువారిగా వస్తుంటారని ఇటువంటి హాస్పిటల్‌ను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు మాత్రం ఎటువంటి ఉద్యోగ భద్రత కూడా లేదని అన్నారు. కాంట్రాక్టర్‌పై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ అతని తొలగించడానికి అధికార యంత్రాంగం ఏ ఒక్క చర్య కూడా తీసుకోలేదని ప్రశ్నించారు. రుయా హాస్పిటల్ పరిధిలో కాంట్రాక్టర్ల విషయంలో కలెక్టర్ గారు కూడా చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌పై, తప్పుడు పనులకు అలవాటు పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కేవై రాజా, యన్ శివ, వైయస్ మణి, సిహెచ్ శివకుమార్, గోవిందస్వామి, శ్రీనివాసులు, అల్లా బక్షు, పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శన

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న ప్రొఫెసర్లు

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూ సమాజ విభాగాధిపతి ప్రొఫెసర్ జి జానకి రామయ్య ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం తిరుపతి జిల్లా సదరు డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె కుసుమ, డాక్టర్ బొల్లినేని ముకుంద నాయుడు, డాక్టర్ సి రమణయ్య, డాక్టర్ ఎమ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎస్ ప్రవీణ్ పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా దామ అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ కార్యకర్త తన పొలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో దేశ ఆవుల మూత్రం పేడ, వివిధ ఆకులతో తయారు చేసినటువంటి కషాయాలు ద్రావణాలు పేడ మూత్రం ఇంగువ ద్రావణం, జీవామృతం, ఘనజీవామృతం గురించి వివరణాత్మకంగా యూనివర్సిటీ విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ కార్యకర్త అయ్యప్ప నాయుడు వివరించారు. ప్రస్తుత రబీ సీజన్ పంటకు అగ్గి తెగులు నివారణకు పేడ మూత్రం ఇంగువ ద్రావణం ప్రత్యక్షంగా చేసి చూపించడం జరిగింది. అలాగే తన అనుభవాన్ని ఆహార భద్రత విషయంపై ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆహారాన్ని పండించుకోవాలంటే, ఎలాంటి మెలకువలు కావాలి అనేది ప్రపంచానికి తెలియపరచాలంటే విశ్వవిద్యాలయాల రీసెర్చ్ విద్యార్థుల ద్వారా బాగా ప్రజలను సదస్సులు, సందర్శనలు ద్వారా చైతన్య పరుస్తుందని ఎంతగానో ద్రోహదపడుతుందని తెలిపారు. తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం మాట్లాడుతూ ప్రస్తుత ఎమర్జెన్సీ సైన్స్ గూర్చి ఎస్వీయూ విద్యార్థులకు విశ్లేషణగా వివరించడం జరిగిందన్నారు.

ఆఖరి అస్త్రంగానే రసాయనాలు వాడాలి

- జిల్లా వనరుల కేంద్రం ట్రైనింగ్ కో ఆర్డినేటర్ భాస్కరయ్య

కార్యక్రమంలో మాట్లాడుతున్న భాస్కరయ్య

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: పంటల సాగులో రసాయన ఎరువులు, మందులు ఆఖరి అస్త్రంగానే వాడాలని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ భాస్కరయ్య తెలిపారు. పుత్తూరు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామస్థాయి విస్తరణ సిబ్బంది పుత్తూరు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామస్థాయిలో స్థానికంగా లభించే సేంద్రియ వనరులను, పశువుల ఎరువులను, పచ్చిరొట్ట పైర్ల సాగుకు మేలైన సాగు పద్ధతులలో భూములకు పోషణ ఇచ్చి, చీడలను అదుపు చేయవచ్చునని తెలిపారు. ప్రకృతి సాగు పద్ధతులు ఇందుకు చాలా ఉపయోగకరమని ఆయన వివరించారు. ఈ పద్ధతులన్నీ చేసినా, ఫలితం లేనప్పుడు నిపుణులు సిఫార్సుల రసాయన ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు, రైతులకు సిఫారసు చేయాలని ఆయన సిబ్బందిని కోరారు. అవసరానికి మించి పంట పొలాలకు రసాయనాలు వాడకం వలన భూమి నిర్జీవమై సాగు పనికి రాకుండా పోవచ్చునని తెలిపారు. రబి కాలంలో వరిలో చేపట్టవలసిన మేలైన సాగు, ఎరువుల వాడకం, చీడల నివారణ, గురించి ఏవో వేణుగోపాలరావు వివరించారు. వేరుశనగ సాగులో చేపట్టవలసిన యాజమాన్యం గురించి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి శాస్త్రవేత్త డాక్టర్ దివ్య వివరించారు. మామిడిలో మంచి పంట కోసం రైతులు చేపట్టవలసిన యాజమాన్యం గురించి మేరుగ భాస్కరయ్య వివరించారు. విస్తరణ సేవలు అందించడంలో సిబ్బందికి ఉండవలసిన వృత్తి నైపుణ్యం గురించి శ్రీకాళహస్తి టెక్నికల్ అధికారి సూర్యప్రకాశ్ రెడ్డి వివరించారు. శిక్షణ ముగింపులో సిబ్బందికి పరీక్ష నిర్వహించి విజేతలకు ఏడిఏ రమేష్ రాజు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వడమాలపేట ఏవో విజయ్ కుమార్, పుత్తూరు ఎఓ కోదండయ్య, నారాయణవనం ఏవో శోభారాణి, విస్తరణ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు 34శాతం రిజర్వేషన్ అమలు చేయండి

- ప్రభుత్వానికి ఏపీ బీసీ పరిరక్షణ సమితి వినతి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బీసీ కులాల కృషిని గుర్తించి బీసీ కులాలకు 34శాతం పోస్టులు ఇటు పార్టీలో, నామినేట్ పోస్టులలో ఇవ్వాలని ఏపీ బీసీ పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తంజావూర్ మునీంద్ర డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం సమావేశంలో తిరుపతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో బీసీ కులస్థులకు అనుకున్న స్థాయిలో ఇటీవల పదవులు రాలేదన్నారు. గ్రేటర్ రాయలసీమ జిల్లాల్లో బీసీ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం కూడా తక్కువన్నారు. ఇటీవల 2 విడుతలలో బీసీ కులాలకు అనుకొన్న స్థాయిలో గ్రేటర్ రాయలసీమలో పదవులు రాలేదని తెలిపారు. ఏపీ రాష్ట్రం యూనిట్‌గా తీసుకుంటే ఉత్తరాంధ్రలో బీసీ కులాలు అనబడే ఓసి కులాలు ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. కోస్తాంధ్రలో గల కొన్ని అగ్ర కులాలు ఉత్తరాంధ్రలో బీసీ రిజర్వేషన్స్ పొందుతున్నారని వ్యాఖ్యానించారు. ఆ కోటాలో వారు బీసీలుగా ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. గ్రేటర్ రాయలసీమ పరిధిలో ఉన్న అసలైన బీసీ కులాలకు చెందిన వారు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం దీనిపై స్పందించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రబాబు, శివానూరు వెంకటేష్, యువరాజు, భాస్కర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని కొంకావీధిలోని సాయిబాబా మందిరంలో శ్రీ సాయి బాబా విగ్రహం ప్రతిష్టంచి 25 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా గురువారం శ్రీ ద్వారకామాయి షిరిడి సాయిబాబా సేవా సమాజ్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సేవా సమాజ్ ప్రతినిధులు మబ్బు దేవనారాయణరెడ్డి, కుడితి సుబ్రమణ్యం, దుర్గం శ్రీనివాస్, మర్ధం శివ, సి రమేష్, పి విజయలక్ష్మి, హరిబాబు, గణేష్, తిరుమలయ్య, దశరథ, ప్రభాకర్, ఆనంద్, భక్తులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 10th ADDL DISTRICT JUDGE OF TIRUPATI
A.S .NO. 52 OF 2023, O.S. NO. 826 OF 2019
Between
Srirama Srinivasulu Naidu and another ...Appellants
And
Y. S. Rama Devi ....Respondent
APPEAL NOTCE TO RESPONDENT
To
Y.S. Rama Devi, D/O Y.Subash,
D.No.302, 3rd Floor,
KNR Apartments, New Balaji Colony,
Tirupati Town & Dt.,
Madam,
It is hereby brought to your notice that the above named appellants filed the above appeal challenging the judgment of the lower court in O.S. No.826/2019 in respect of the suit schedule properties. The said appeal is posted for your appearance on 9.12.2024, so that you are hereby ordered to appear before the Court on 9.12.2024 at about 10.30 A.M. either in person or through pleader and answer the said suit failing which the matter will be heard and determined in your absence.
(B.O.)
Sd/-
C.K.RAGHU
Advocate for appellants

పబ్లిక్ నోటీసు
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూమనిని నా కక్షిదారులైన 1). పోతుగుంట సునీల్, తండ్రి పి. మణినాయుడు, 2) జుట్టు అనూరాధ, భర్త పి. సునీల్, డోర్ నెం. 1-12ఎ, లక్ష్మమ్మకండ్రిగ గ్రామం, పాదిరేడు పోస్ట్, వడమాలపేట మండలం, తిరుపతి జిల్లా వాస్తవ్యులు అసలు హక్కుదారుడైన పుట్ట ప్రవీణ్ కుమార్, తండ్రి పి. సిద్ధిరామిరెడ్డి, డోర్ నెం. 2-15, చుట్టగుంట రామాపురం గ్రామం మరియు పోస్టు, రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లా వారి విక్రయం ద్వారా కొనుగోలు చేయుచున్నారు. ఈ క్రింది ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు వున్న ఈ రోజు నుండి వారం రోజులలో తెలియజేయవలసినదిగా మనవి.
షెడ్యూలు :
తిరుపతి జిల్లా , తిరుపతి సబ్‌డిస్ట్రిక్, తిరుపతి రూరల్ మండలం, నెం. 14, దుర్గసముద్రం గ్రామ దాఖలా, సర్వేనెం. 9/2ఎఫ్‌లోని డ్రై ల్యాండ్, పూరా విస్తీర్ణం ఎ. 0-78 సెంట్లలో ఎ. 0-15 సెంట్లుకు లేదా హెక్టారు 0-060 భూమి మాత్రం ఇందుకు హద్దులు.
తూర్పు : సర్వేనెం. 9/2జిలో పి. క్రిష్ణారెడ్డి భూమి.
పడమర : మేము నిలుపుకున్న భూమి.
ఉత్తరం : చంద్రగిరి బాట.
దక్షిణం : మేము నిలుపుకున్న భూమి.
రాయపనేని గజేంద్ర, బి.కాం, బి.ఎల్.,
పాదర్తి సుజాత, ఎమ్.ఎ.ఎల్.ఎల్.ఎమ్.,
డి.వి.ఎల్.ఢిల్లీబాబు, బి.కాం, ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్స్
డోర్ నెం. 19-3-1/సి4,3వ క్రాస్‌లెఫ్ట్,
పోస్టల్ కాలనీ, రేణిగుంట రోడ్డ్,
తిరుపతి, సెల్ నెం: 9490276001.

శ్రీవారిని దర్శించుకున్న మంత్రులు

తిరుమల : రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో మంత్రులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీవారి దర్శనానికి వివాదాలు లేకుండా సామాన్య భక్తులకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. అన్నవితరణ కేంద్రం వద్ద ఫిర్యాదుల పుస్తకాలను తాను తనిఖీ చేశానని, ఫిర్యాదుల పుస్తకంలో సౌకర్యాలు అన్నీ బాగున్నాయని భక్తులు రాశారన్నారు. తిరుమలను ప్రక్షాళన చేయాలన్న సిఎం చంద్రబాబు ఆకాంక్ష మేరకు ఇంకా అభివద్ధి చేయాలని, భవిష్యతులో ప్రతి నెలా భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షిస్తానన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా ధూప దీప నైవేద్యాలకు 10 వేల రూపాయలను ఇస్తానని సిఎం చెప్పారని, గతంలో 5400 ఆలయాలకు ధూప దీప నైవేద్యాలు కోసం 5 వేల రూపాయలను ఇచ్చేవారని, కొత్తగా మరి కొన్ని ఆలయాలు అప్లికేషన్ పెట్టారన్నారు. కొత్త ఆలయాల అప్లికేషన్ వెరిఫికేషన్ అయిన తర్వాత పది వేల రూపాయలను ఇస్తామన్నారు. తిరుమలలో మఠాల అక్రమాలపై టిటిడి పాలక మండలి దష్టి సారించిందని తెలిపారు.

జాతర పేరిట బలవంతపు వసూళ్లొద్దు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వచ్చే నెల మొదటి వారంలో జరగబోయే ఏడు గంగమ్మల జాతరను పురస్కరించుకుని కమిటీ నిర్వాహకులెవరైనా ప్రజల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతర సందర్భంగా కొందరు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని తమకు ఫిర్యాదు అందిందన్నారు. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

చెత్త తరలింపు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను తరలించేందుకు ఏర్పాటు చేసిన చెత్త తరలింపు కేంద్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య గురువారం తనిఖీ చేసారు. నగరంలో ఇంటింటి నుండి సేకరించిన చెత్తను తరలించేందుకు న్యూ బాలాజి కాలని, వినాయక సాగర్ వద్ద చెత్త తరలింపు కేంద్రాలను (గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్) ఏర్పాటు చేశారు. వినాయక సాగర్ వద్ద ఉన్న కేంద్రాన్ని గురువారం కమిషనర్ ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి పరిశీలించారు. ఎన్ని వాహనాలు వస్తున్నాయి? ఒక్కో వాహనంలో ఎంత చెత్త వస్తోంది? వాహనాల కండిషన్ తదితర విషయాలను పరిశీలించారు. డ్రైవర్లు, సిబ్బంది హాజరు నమోదు, వాహనాల రాకపోకలు రిజిస్టర్ ను పరిశీలించారు. ప్లాంట్స్ నిర్వహణ తదితర విషయాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్ ఉన్నారు.

ఉచిత శిక్షణతో 'ఉపాధి' అవకాశాలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవచ్చని డాక్టర్ ఎం.అర్చన తెలిపారు. చెన్నారెడ్డి కాలనీలో నవ భారత సేవా సమాజ్ సంస్థ, యువజన సేవల శాఖ-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమన్వయంతో ఉచిత నైపుణ్యా శిక్షణ కార్యక్రమాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ (పెయింటింగ్) కోర్సులో ఒక నెల శిక్షణ ఇచ్చారు. పూర్తి చేసిన మహిళలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన సంస్థ ఉపాధ్యక్షులు, శ్రీ చక్ర హాస్పిటల్ డాక్టర్ ఎం.అర్చన సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. తిరుపతి జిల్లా సెట్విన్ సీఈవో కె కుమార్, సెట్విన్ విభాగం అసిస్టెంట్ మేనేజర్/అకౌంటెంట్ బి.చక్రీయ నాయక్, సంస్థ ప్రధాన కార్యదర్శి ఎండి రహమతుల్లా షరీఫ్ పాల్గొన్నారు.

రోడ్డేశారు.. లైట్లు మరిచారు..!

ఫోర్ లైన్ రహదారిలో చిమ్మచీకట్లు / తరచూ వాహనదారులకు ప్రమాదాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మంగళం నుంచి మంగాపురాన్ని కలిపేందుకు మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మంచి రోడ్డు వేశారు. ఇరుకు దారులను విస్తరించారు. రాళ్లతో నిండిన మార్గాన్ని రాజమార్గం చేశారు. కానీ లైట్లు ఏర్పాటు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం చూపారు. వెరసి ఆ మార్గంలో సాయంత్రం అయితే ప్రయాణించాలంటే వాహనదారులు, పాదచారులు భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు. తరుచు ప్రమాదాల బారిన పడుతూ తమ జీవితాన్ని పణంగా పెడుతుండటం గమనార్హం.

లైట్లు లేక ప్రమాదాలకు నిలయంగా రహదారి

తిరుమల శ్రీవారి ఆలయం తర్వాత అంతటి ప్రాముఖ్యత పొందినది అలిమేలుమంగాపురం (తిరుచానూరు). వెంకటేశ్వరస్వామి సతీమణి పద్మావతి దేవి కొలువైన ప్రాంతం కావడంతో వేలాది మంది భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. తిరుచానూరుకి రేణిగుంట, మంగళం, సిఆర్ఎస్, తిరుచానూరు రైల్వేస్టేషన్ నుంచి రాకపోకలు సాగించాలంటే ప్రధాన రహదారి, నారాయణాద్రి ఆసుప్రతి నుంచి చైతన్యపురం మీదుగా తిరుచానూరుకు వెళ్లే మార్గం కీలకమైనది. జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లేందుకు ఆటోనగర్, మంగళం, శెట్టిపల్లి, జీవకోన, తిమ్మినాయుడుపాళెం, రేణిగుంట, తదితర ప్రాంతాల వారికి ఈ రోడ్డు అవసరం. గతంలో గుంతలమయంగా... రాళ్లు తేలి... ఇరుకు ఇరుకుగా సింగల్ మెటల్‌రోడ్డుగా ఉండేది. ఈ మార్గంలో ప్రయాణీకులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉండేది. ఏళ్ల తరబడి సమస్య పరిష్కారం కాక ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయరైంది. ఎట్టకేలకు టిటిడి సహకారంతో మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా తిరుచానూరు 150 బైపాస్‌రోడ్డు నుంచి ఉప్పరపల్లి, నారాయనాద్రి ఆసుపత్రి వరకు నూతన రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. 2.25 కి లోమీటర్ల మేరకు 150 అడుగుల వెడల్పుతో రూ.13.29 కోట్ల రూపాయలు వ్యయంతో డివైడర్‌తో కూడిన 4 లేన్ల రోడ్డును నిర్మించారు. కానీ ఆ రహదారిలో లైట్లు వేయడం మరిచారు. సాయంత్రం 6 గంటలు అయితే ఆ మార్గం మొత్తం చిమ్మచీకటిగా ఉండడంతో, ఆఖరికి డివైడర్ సైతం అగుపించక అనేకే మంది వాహనదారులు, పావచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుంచి ప్రారంభమైనా కనీసం తాత్కాలిక లైటింగ్‌ను ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. చీకటి రోడ్డులోనే వాహనదారులు ప్రయాణం చేస్తున్నారు. గురువారం రాత్రి 6.30 గంటల సమయంలో అటుగా వెళుతున్న ఓ కారు రోడ్డు దాటుతున్న గేదెను గమనించకుండా ఢీకొట్టి వెళ్లింది. తీవ్రరక్తగాయాలతో గేదే రోడ్డుకు అడ్డుగా పడి మృతిచెందింది. గేదే రంగుసైతం చీకట్లో కలిసిపోవడంతో అక్కడ ఏమి జరిగిందే ఎవ్వరికి తెలియదు. వెనుకనే వస్తున్న స్కూల్ బస్సు వేగంగా గేదె వద్దకు రావడాన్ని గమనించిన, ఓ వ్యక్తి అప్రమత్తం చేయడంతో ఎట్టకేలకు సడన్‌బ్రేక్‌వేసి, డివైడర్‌ను గుద్దుకుని ఆపేశాడు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. రోడ్డుపై ఉన్న గేదెను తొలగించేందుకు అటుగా వెళ్లుతున్క ఒకరిద్దరు ద్విచక్రవాహనదారులు ప్రయత్నం చేస్తున్న సమయంలోనే తిరుచానూరు సచివాలయంలో పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న ఓ మహిళా ఉద్యోగి ద్విచక్రవాహనం వస్తూ ప్రమాదం బారిన పడిన గేదెను గమనించక ఢీకొట్టింది. దీంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆమెను స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరిలించి వెనువెంటనే చికిత్స అందజేయడంతో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గేదెను రోడ్డుపక్కకు తొలగించారు. టిటిడి అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆ రోడ్డులో లైట్ల ఏర్పాటుకు చొరవ చూపి, వాహనదారులు, పాదాచారులను ప్రమాదబారిన పడకుండా చూడాలని పలువురు స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

రైల్వే గేటు మూసివేత

జనానికి 'రహదారి' కష్టాలు

ప్రత్యామ్నాయం లేక వాహనదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణం నుంచి ఊరందూరుకు వెళ్లే మార్గంలో ప్రజలు రహదారి కష్టాలు పడుతున్నారు. పానగల్లు వద్ద రైల్వే గేటు మరమ్మతు పనులు జరుగుతున్నాయి. రైల్వే అధికారులు పాత పట్టాలను తొలగించి కొత్త వాటిని అమర్చుతున్నారు. దీనివల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కొత్త పట్టాలను ఏర్పాటు చేస్తుండడం వల్ల శ్రీకాళహస్తి నుంచి పంగూరు మార్గంలో వెళ్లే గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా ఊరందూరు రెవెన్యూలోని కర్మాగారాల వారు అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ మార్గం రద్దీగా ఉంటుంది. వంతెన కింద భాగంలో వర్షం నీళ్లు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది. ప్రత్యామ్నాయ రోడ్డు సదుపాయం ఏర్పాటు చేయకనే అటు రైల్వే అధికారులు, ఇటు రోడ్ల భవనాల శాఖ అధికారులు గేటు మూసివేయడంతో ప్రజలు కష్టాలు పడుతున్నారు. ప్రతిరోజు ఈ మార్గంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తుంటాయి. ఆర్టిసి బస్సు ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వచ్చి వెళుతుంటారు. ఏర్పేడు మండలంలోని పలు గ్రామాలకు, వెంకటగిరికి వెళ్లడానికి ఈ దారి ఎంతో ఉపయోగంగా ఉంది. ఊరందూరు సమీపంలో ఉన్న కర్మాగారాల వారు తమ ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు పంపడానికి, ముడి సరుకులు తీసుకురావడానికి ఈ మార్గం ఎంతో అనుకూలం.రైల్వే గేటు మూసివేయడం వల్ల ఏర్పేడు నుంచి లేదా వెంకటగిరి మీదుగా వాహనాలు వస్తున్నాయి. కొన్ని వాహనాలు కొత్త ఫ్లై ఓవర్ మీదుగా వస్తున్నాయి. డిసెంబర్ ఒకటో తేదీ వరకు గేటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంది. రైల్వే వంతెన కింద నుంచి వెళ్తున్న దారిని మరమ్మతు చేస్తే వాహనాల రాకపోకలకు కొంతవరకు అనుకూలంగా ఉంటుంది.